teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక




దసరా పండుగను పురస్కరించుకొని శనివారం మా కార్యాలయానికి సెలవు ఆదివారం సంచిక వెలువడదు పునర్దర్శనం సోమవారం

ములుగు | సంపుటి : 03 | సంచిక : 168 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 12 అక్టోబర్ 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



## డిజిటల్ వ్యవసాయం పరివర్తన అన్వేషణపై కాన్ఫరెన్స్

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 11 (తీన్మార్ న్యూస్): డిజిటల్ వ్యవసాయం యొక్క పరివర్తన సామర్థ్యాన్ని అన్వేషించడానికి ఇండియా డిజిటల్ అగ్రి కాన్ఫరెన్స్ 2024 శుక్రవారం న్యూఢిల్లీలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా వ్యవసాయం మరియు రైతుల సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ దేవేష్ చతుర్వేది మాట్లాడుతూ, భారతీయ

మిగతా 2 లో




# ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి సర్కార్ కీలక నిర్ణయం

## లబ్ధిదారుల గుర్తింపు కోసం కమిటీల ఏర్పాటుకు నిర్ణయం

ఇప్పటికే జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ

ఈ మేరకు జీఓ జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం





హైదరాబాద్, అక్టోబర్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో ఎన్నికల హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోంది. కాంగ్రెస్ ఎన్నికల ఆరు గ్యారంటీల హామీల్లో ప్రధానమైనది ఇందిరమ్మ ఇళ్ళు, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇళ్ళ

మిగతా 2 లో

# మంత్రి కొండా సురేఖపై దుష్ప్రచారం

మంత్రివర్గం నుండి తప్పిస్తారనేది అవాస్తవం

సురేఖ అంశంపై అధిష్ఠానం కూడా వివరణ కోరలేదు

కోర్టు ఏమి చెబుతుందో వేచి చూద్దాం

స్పష్టం చేసిన టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తప్పిస్తారన్న ప్రచారంలో వాస్తవం లేదని, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. నాగార్జున కుటుంబంపైన చేసిన వ్యాఖ్యలు ఆమె వెనక్కు తీసుకున్నరోజే ఈ అంశం ముగిసిపోయిందని పేర్కొన్నారు. సురేఖ అంశంపై అధిష్ఠానం కూడా ఏ వివరణ కోరలేదన్నారు.

హైదరాబాద్, అక్టోబర్ 11 (తీన్మార్ న్యూస్): నాగార్జునపై సురేఖ ఉద్దేశపూర్వకంగా వ్యాఖ్యలు చేయలేదని, కేటీఆర్ తీరు వల్లే అలా మాట్లాడారని చెప్పారు. అయినా కూడా సురేఖ అలా మాట్లాడాల్సింది కాదన్నారు. ఈ అంశంలో నాగార్జున కోర్టును ఆశ్రయించడంపై స్పందిస్తూ కోర్టు ఏమి చెబుతుందో చూద్దామని పేర్కొన్నారు. రెండో విడత నామినేటెడ్ పదవుల భర్తీ దీపావళి లోపున చేస్తామని వెల్లడించారు. నెల రోజుల లోపు టీపీసీసీ కార్యవర్గాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. గాంధీభవన్‌లో శుక్రవారం మహేశ్ కుమార్‌గౌడ్ మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ప్రభుత్వం దృష్టి అంతా ప్రస్తుతం మూసీ ప్రక్షాళనపైనే ఉందన్నారు. మూసీ సుందరీకరణ రెండో అంశమన్నారు. డీపీఆర్ అవసరం సుందరీకరణకోసమే కానీ ప్రక్షాళన కోసం

మిగతా 2 లో

## పోలీస్ పరిష్మన్ల కోసం అందుబాటులోకి వెబ్‌సైట్

సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 11 (తీన్మార్ న్యూస్): పోలీస్ పరిష్మన్ల కోసం ఆన్‌లైన్ ద్వారా అనుమతి ఇచ్చే వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి వెల్లడించారు. అనుమతులు

మిగతా 2 లో

## సమగ్ర కులగణనపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

ఇంటింటి సర్వే చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటన



హైదరాబాద్, అక్టోబర్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో సమగ్ర కులగణనపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేయనున్నట్లు ప్రభుత్వం జీవోలో పేర్కొంది. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై సర్వే చేయనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

మిగతా 2 లో

## కలకలం రేపిన ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం

విమానంలో 140 మంది ఉన్నట్లు సమాచారం



.. వివరాలు 2లో



## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాలకు శ్రీకారం

ఏకకాలంలో 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంకుస్థాపన

హైదరాబాద్, అక్టోబర్ 11 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల భవన నిర్మాణ పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో ఈ భవనాలకు ప్రభుత్వం శంకుస్థాపన చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం

మిగతా 2 లో

## డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన క్రికెటర్ మహ్మద్ సిరాజ్

హామీని నెరవేర్చిన సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, అక్టోబర్ 11 (తీన్మార్ న్యూస్): భారత ప్లేయర్, హైదరాబాదీ క్రికెటర్ మహ్మద్ సిరాజ్ రాష్ట్ర డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) గా బాధ్యతలు స్వీకరించాడు. శుక్రవారం రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్‌కు రిపోర్ట్ చేసిన సిరాజ్ అధికారికంగా బాధ్యతలు స్వీకరించాడు. టీ20 ప్రపంచకప్

మిగతా 2 లో



## ఆరోగ్యశాఖలో 371 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

దగ్గర పడుతోన్న దరఖాస్తు గడువు

హైదరాబాద్, అక్టోబర్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఆరోగ్యశాఖలో మరో 371 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. గత నెలలో విడుదల చేసిన ఫార్మాసిస్ట్, నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగాల భర్తీకి అనుబంధంగా ఈ నోటిఫికేషన్ విడుదలైంది. గత నెలలో 2050 నర్సింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడగా, తాజాగా మరో 272 పోస్టులను జతచేశారు. దాంతో భర్తీ చేయనున్న మొత్తం నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల సంఖ్య 2322కి చేరింది. మరోవైపు

మిగతా 2 లో



## పలు హెూటల్స్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు

ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ హెడ్ జ్యోతిర్మయి ఆధ్వర్యంలో తనిఖీలు

హెూటల్ యాజమాన్యంపై ఆగ్రహం..

స్వీట్ యాజమాన్యంపై కేసు

2

## గ్రూప్-3 అభ్యర్థులకు టీజీపీఎస్సీ కీలక ప్రకటన




పరీక్షలు షెడ్యూల్‌ను రిలీజ్ చేసిన బోర్డు

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ గ్రూప్-3 అభ్యర్థులకు టీజీపీఎస్సీ (తెలంగాణ పబ్లిక్

మిగతా 2 లో

# ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి సర్కార్ కీలక నిర్ణయం




మొదటి పేజీ తరువాయి

లబ్దిదారులను గుర్తించేందుకు ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీనికి సంబంధించిన జీవోను ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసింది. గ్రామ పంచాయితీల్లో, మున్సిపల్ వార్డు స్థాయిల్లో ఈ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలంగాణ ప్రభుత్వం జీవోలో పేర్కొంది. గ్రామస్థాయిల్లో సర్పంచ్ లేద ప్రత్యేక అధికారి చైర్ పర్సన్ ఉండగా మున్సిపాలిటీ స్థాయిల్లో కౌన్సిలర్ లేదా కార్పొరేటర్ చైర్ పర్సన్ గా ఉండనున్నారు. ఇక ఇందిరమ్మ ఇళ్ల కమిటీ కన్వీనర్ కన్వీనర్ గా పంచాయితీ కార్యదర్శి, వార్డ్ ఆఫీసర్ ఉంటారు. అలాగే కమిటీలో ఇద్దరు ఎస్ హెచ్జీ సభ్యులు, ముగ్గురు స్థానికులు ఉండనున్నారు. కాగా ఈ కమిటీలు శనివారం నాటికి ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులు అందాయి. కమిటీల కోసం పేర్లు పంపాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ప్రభుత్వం ఆదేశించింది. ఈ కమిటీలు ఇందిరమ్మ ఇళ్ల అర్హులకు అవగాహన కల్పించడంతోపాటు, అనుమానాలు నివృత్తి చేస్తారు.



## మంత్రి కొండా సురేఖపై దుష్ప్రచారం

మొదటి పేజీ తరువాయి

కాదని స్పష్టం ఇచ్చారు. పేద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రక్షాళన చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మూసీ బాధితుల్లో సగం మంది ప్రక్షాళనకు ఒప్పుకొన్నారని వెల్లడించారు. కాగా తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సోషల్ మీడియా వేదికగా తమ గొంతును వినిపించామే కానీ.. బీఆర్ఎస్ వారిలాగా దుర్వినియోగం చేయలేన్నారు. ఆ పార్టీ నేతలు దుబాయి నుంచి సోషల్ మీడియా ఖాతాలు తెరిచి వాటి ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారరన్నారని విమర్శించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ బలమైన నేతలు కాబట్టే సోషల్ మీడియాలో వారిని టార్గెట్ చేస్తున్నారన్నారు. సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేసిన వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి త్వరలోనే మరి కొన్ని చేరికలు ఉంటాయని వెల్లడించారు. బీసీల పక్షాన మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న.. పార్టీ లైన్ తప్పారని అనుకోవడానికి వీల్లేదన్నారు. అయితే బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీ సానుకూలంగా ఉందన్నారు. మజ్లిసతో పార్టీతో స్నేహం వేరు.. శాంతి భద్రతల అంశం వేరని మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. తప్పు తమవారు చేసినా.. వారు చేసినా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. ఫిరోజ్‌ఖాన్, ఆయన అనుచరులపై మజ్లిస్ నేతల దాడి అంశంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరినట్లు వెల్లడించారు. కాగా దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మహేశ్ కుమార్‌గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీస్ పరిష్మన్ల కోసం అందుబాటులోకి వెబ్‌సైట్

మొదటి పేజీ తరువాయి

పొందే పద్ధతిని సులభతరం చేసినట్లు ఆయన చెప్పారు. ఇకపై పరిషన్లు పొందేందుకు ప్రజలు నేరుగా కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్ ద్వారా కొన్ని అనుమతులు ఇస్తున్నామని, త్వరలోనే పూర్తిగా పరిషన్లు ఇచ్చేందుకు చర్యలు చేపట్టినట్లు సీపీ తెలిపారు. ఈ సందర్భంగా సీపీ అవినాశ్ మాట్లాడుతూ పోలీసులు కొన్ని కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. అన్నిటికీ ఆన్ లైన్ ద్వారా అనుమతి ఇచ్చే సైబరాబాద్ పోలీస్ పర్మిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్ ప్రవేశపెట్టాం. దీని ద్వారా ప్రస్తుతం కొన్ని సర్వీసెస్ మాత్రమే అనుమతి ఇస్తున్నాం. అన్ని కార్యక్రమాలకూ పర్మిషన్లను ఇచ్చేలా త్వరలోనే దీన్ని సిద్ధం చేస్తాం. ఈవెంట్స్, బ్లాస్టింగ్ ఎన్వోసీకి సంబంధించిన అనుమతులను మాత్రమే ప్రస్తుతం ఇస్తున్నాం. ఇకపై ప్రజలు భౌతికంగా స్టేషన్‌కు వచ్చి దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. ఈ సిస్టమ్ ద్వారా త్వరగా అనుమతులు లభించేందుకూ అవకాశం ఉంటుంది. అలాగే సమయం కూడా ఆదా అవుతుంది అని చెప్పారు. పోలీస్ పర్మిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా అనుమతులు తీసుకోవాల్సిన వారు ఆన్‌లైన్‌లో వివరాలు ఇవ్వాల్సి ఉంటుందని సైబరాబాద్ జాయింట్ సీపీ జోయల్ డెవిస్ తెలిపారు. వైబ్‌సైట్‌లో నేరుగా లాగిన్ అయ్యి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా జోయల్ మాట్లాడుతూ అన్ని రకాల ఈవెంట్లకి సంబంధించిన వివరాలు ఇందులో ఉంటాయి. అనుమతుల కోసం ఇంతకు ముందు రకరకాల కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఇప్పుడు పరిస్థితి మారింది. అనుమతి కోసం దరఖాస్తు చేసుకునే వారి ఆధార్ కార్డు వివరాలు సైబ్‌లో పొందుపరచాలి. స్థలం, పార్కింగ్ వివరాలు అనుమతి కోరేటప్పుడు ఇవ్వాల్సి ఉంటుంది. ఈవెంట్ సమయం కూడా పొందుపరచాల్సి ఉంటుంది. ఈవెంట్ సామర్థ్యం వివరాలు కూడా నమోదు చేయాలి. ఆన్‌లైన్ ద్వారా ఎన్ని టికెట్లు విక్రయిస్తున్నారు, ఎంతమంది వస్తున్నారనే అంశాలనూ పొందుపరచాల్సి ఉంటుంది. సెలబ్రిటీలు, పెర్ఫామర్ల వివరాలనూ మెన్షన్ చేయాలి. లిక్కర్ సర్వీస్ ఉంటే ఎక్సైజ్ అనుమతులు జత చేయాలి. అనుమతి కోసం దరఖాస్తు చేసేటప్పుడు పార్కింగ్ లేఅవుట్ వివరాలు ఇవ్వాలి. సీసీ కెమెరాలు, ఫైర్, మెడికల్‌కు సంబంధించిన అంశాలనూ వైబ్‌సైట్‌లో సమర్పించాల్సి ఉంటుంది. ఇంతకు ముందు చలాన కట్టి మాకు ఇవ్వాల్సి ఉండేది. ఇప్పుడు నేరుగా వెబ్ సైట్‌లోనే నగదు చెల్లించే అవకాశం కల్పించాం. ఈవెంట్ రద్దు చేసుకోవడానికీ అవకాశం కల్పిస్తున్నాం. అనుమతి తీసుకున్న తర్వాత మధ్యలో ఈవెంట్ సామర్థ్యాన్ని పెంచుకోవడానికీ అనుమతులు ఇస్తాం. పరిషన్ల కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయనే విషయాలనూ ఇందులో చూసుకోవచ్చు అని తెలిపారు.

## డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన క్రికెటర్ మహ్మద్ సిరాజ్

మొదటి పేజీ తరువాయి

జట్టులో సభ్యుడైన మహ్మద్ సిరాజ్‌కు గ్రూప్-1 స్థాయి ఉద్యోగమిస్తామని గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటిచ్చిన విషయం తెలిసిందే. ఒకవేళ పోలీసు శాఖలో చేరాలనుకుంటే డీఎస్పీ వంటి ఉన్నత పదవులలో నేరుగా ప్రవేశం కల్పిస్తుందని చెప్పారు. ఇప్పుడు సిరాజ్ విధుల్లో చేరడంతో ఈ హామీ నెరవేరింది. అంతర్జాతీయ క్రికెట్‌లో భారత దేశానికి, మన తెలంగాణ రాష్ట్రానికి గొప్ప పేరు, గౌరవాన్ని తెచ్చిన సిరాజ్‌ను ముఖ్యమంత్రి అభినందించారు. ఈ క్రమంలో సిరాజ్‌కు ఇంటి స్థలం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించారు. ఇప్పుడు ఈ రెండు హామీలను ప్రభుత్వం నెరవేర్చింది.

## ఆరోగ్యశాఖలో 371 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

మొదటి పేజీ తరువాయి

633 ఫార్మసిస్ట్ పోస్టులకు అదనంగా మరో 99 పోస్టులు కలుపుతూ నోటిఫికేషన్ వెలువడింది. దాంతో మొత్తం ఫార్మసిస్ట్ పోస్టుల సంఖ్య 732కి చేరింది.

### దగ్గర పడుతోంన్న దరఖాస్తు గడువు

నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల దరఖాస్తులకు అక్టోబర్ 14 తుది గడువు. నవంబర్ 17న ఆన్‌లైన్‌లో (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) రాత పరీక్ష నిర్వహించనున్నారు. ఇక ఫార్మసిస్ట్ పోస్టులకు అక్టోబర్ 21వ తేదీ తుది గడువు కాగా, నవంబర్ 30న రాత పరీక్ష నిర్వహించనున్నారు. జోన్లు, కేటగిరీల వారీగా ఖాళీల వివరాలను బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో (https://mhsrb.telangana.gov.in/MHSRB/home.htm) అందుబాటులో ఉంచారు.

## పలు హొటల్స్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు




కరీంనగర్ జిల్లా, అక్టోబర్ 11 (తీన్మార్ న్యూస్): కరీంనగర్‌లోని పలు హొటల్స్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ హెడ్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్, వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో కరీంనగర్ మైత్రి హొటల్‌లో ఆకస్మిక తనిఖీలు చేశారు. పలు నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించి కేసు నమోదు చేశారు. హొటల్ రిఫ్రిజిరేటర్‌లో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మెయింటైన్ చేయలేదని తేలింది. ఫుడ్ గ్రేడ్ లేని ప్లాస్టిక్ కవర్లలో భారీగా మాంసపు ఉత్పత్తులను నిలువ చేసి, హానికర ప్రమాదకరమైన రంగులను కలిపిన చికెన్ డ్రమ్ స్టిక్స్‌ను గుర్తించారు. తుప్పు పట్టిన వంట పాత్రలను వంటలు తయారు చేయడానికి ఉపయోగించడమే కాకుండా బూజు పట్టిన కూరగాయలను వాడుతున్నట్లు అధికారుల తనిఖీల్లో బయటపడింది. హొటల్ యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, 25 వేల విలువగల 20 కేజీల మాంసపు ఉత్పత్తులను చెత్తలో పడేశారు. అదే విధంగా మిఠాయివాలా స్వీట్ షాప్ నందు కూడా తనిఖీలు చేశారు. ఈ స్వీట్ షాప్‌లో మోతాదుని మించిన కృత్రిమ హానికరమైన రంగులను స్వీట్స్ తయారీకి ఉపయోగించినట్లు గుర్తించారు. కేక్స్, స్వీట్స్ తయారీలో గడువు ముగిసిన ముడి సరుకులు ఉపయోగించారని వెల్లడైంది. మ్యానుఫ్యాక్చరింగ్ డేట్, ఎక్స్పైరీ డేట్ లేని బ్రెడ్ ప్యాకెట్స్, లేబుల్ డిఫెక్ట్స్ గుర్తించిన అధికారులు7 వేల రూపాయల విలువైన పనికిరాని ఆహార పదార్థాలను చెత్తలో వేశారు. అపరిశుభ్ర వాతావరణంలో ఆహారం తయారు చేసి అమ్ముతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న సదరు మిఠాయి వాలా యాజమాన్యంపై కేసు నమోదు చేశారు.

## పేదల పట్ల చిత్తశుద్ధితో పని చేస్తున్నాం

- పొన్నెకల్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం
- శంకుస్థాపనంలో మంత్రి పొంగులేటి

**ఖమ్మం, అక్టోబర్ 11 (తీన్మార్ న్యూస్) :** పేద ప్రజల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమిలేదని మంత్రి పొంగులేటి విమర్శించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు 10 వేల 6 పోస్టులు డీఎస్సీ ద్వారా ఇచ్చామని చెప్పారు. ఉపాధ్యా యుల బదిలీలతో పాటు ఉద్యోగ ఉన్నతి ఇంది రమ్మ ప్రభుత్వం కల్పించిందని, గత ప్రభుత్వం అనేక స్కూల్స్ పెట్టిందే తప్ప పక్కా వసతి కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 28 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు శంకుస్థాపన చేసుకుంటున్నామని, పేదల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధతో పనిచేస్తోం దని, విద్య వైద్యానికి ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట వేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్‌లో నూతనంగా నిర్మించను న్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం అమ్మ ఆదర్శ పథకంతో రూ. 657 కోట్లతో ప్రభుత్వం వచ్చిన మూడునెల్లోనే చేపట్టి సౌకర్యాలు కల్పిం చిందని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇందిరమ్మ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా ఇంటిగ్రేటెడ్ స్కూలకు శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో అన్ని నియోజక వర్గాల్లో 125 నుంచి 150 కోట్లతో అద్భుతమైన స్కూల్ ఈ ప్రభు త్వం నిర్మాణం చేయబోతోందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజల నెత్తిన భారం మోపిందని ధ్వజమెత్తారు. కాం గ్రెస్ ప్రభుత్వం వచ్చాక రూ. 300 కోట్లతో అనేక కంపెనీలతో స్కిల్ డవలప్ మెంట్ నైపుణ్యం పెంపొందించే అవకాశం కలిపించిం దన్నారు. మాటలతో కాదు ఇందిరమ్మ ప్రభు త్వం చేతలతో చేసి చూపిస్తుందని.. ప్రవేటుకు దీటుగా పేద విద్యలకు కార్పొరేట్ విద్యానందిం చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో సమీ కృత గురుకులాల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకా రం చుట్టింది.

## రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి దసరా శుభాకాంక్షలు



తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దసరా శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా (ఎక్స్) వేదికగా పోస్టు పెట్టారు. తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణకు నిత్య విజయాలు కలగాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా హిందువులు జరుపుకునే అతి ముఖ్యమైన పంగల్లో దసరా ఒకటి. తెలుగు ప్రజలకు దసరా అతిపెద్ద పండగ. ఇప్పటికే రెండు రాష్ట్రాల్లో దసరా పండగ సందడి మొదలైంది. ఉద్యోగ, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు సొంతూళ్లకు ఆల్రెడీ పయణమయ్యారు. ఈ క్రమంలోనే బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిక్కిరిసిపోతున్నాయి. విజయ దశమి రోజున అంతా ఒక్కచోట చేరి ఆనందంగా గడుపుతుంటారు.

## డిజిటల్ వ్యవసాయం పరివర్తన అన్వేషనపై కాన్ఫరెన్స్




మొదటి పేజీ తరువాయి

వ్యవసాయాన్ని ఆధునీకరించడానికి సాంకేతికత మరియు డేటా ఆధారిత పరిష్కారాలను ఉపయోగించుకోవడంలో డిజిటల్ మిషన్ యొక్క ఔచిత్యాన్ని నొక్కి చెప్పారు. దేశంలోని వ్యవసాయ భూదృశ్యాన్ని మార్చడంలో డిజిటల్ వ్యవసాయం యొక్క కీలక పాత్రను కూడా ఆయన నొక్కి చెప్పారు. జ్ఞాన మార్పిడిని పెంపొందించడం, అత్యాధునిక ఆవిష్కరణలను ప్రదర్శించడం మరియు క్రాస్ సెక్టార్ సహకారాన్ని ప్రోత్సహించడం ఈ సదస్సు లక్ష్యం అని వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది. విధాన నిర్ణేతలు, పరిశ్రమల నిపుణులు, పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు, పరిశోధకులు మరియు రైతులను ఏకతాటిపైకి తీసుకురావడం ద్వారా డిజిటల్ యుగంలో వ్యవసాయం యొక్క భవిష్యత్తును రూపొందించడానికి ఈ సదస్సు మార్గం సుగమం చేసిందని కూడా పేర్కొంది.

## సమగ్ర కులగణనపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

మొదటి పేజీ తరువాయి

వెల్లడించారు. సర్వే బాధ్యత ప్రణాళికశాఖకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. 60 రోజుల్లో సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు.

### ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్

రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. హైకోర్టు విశ్రాంత జడ్జి జస్టిస్ షమీమ్ అక్తర్‌ను కమిషన్ చీఫ్‌గా ప్రభుత్వం నియమించింది. ఉపకులాల వారీగా ఎస్సీల వెనకబాటుతనాన్ని కమిషన్ అధ్యయనం చేయనుంది. 60 రోజుల్లో నివేదిక సమర్పించాలని కమిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం సూచించింది.

## కలకలం రేపిన ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 11 (తీన్మార్ న్యూస్): తిరుచ్చి ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం తలెత్తడం కలకలం రేపింది. తిరుచ్చి నుంచి షార్జా వెళ్తున్న %ూఃదీ% 613 విమానంలో శుక్రవారం సాయంత్రం సాంకేతిక సమస్య తలెత్తింది. ఆ సమయంలో విమానంలో మొత్తం 140 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. టేకాఫ్ అయిన కాసేపటికే ఈ లోపం ఏర్పడింది. అనంతరం గంటన్నరకుపైగా విమానం గాల్లో చక్కర్లు కొట్టింది. దీంతో తిరుచ్చి ఎయిర్‌పోర్టులో ప్రయాణికుల బంధువులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సాంకేతిక లోపం తలెత్తడంతో పైలట్ ఎమర్జెన్సీ ప్రకటించాడు. సేఫ్ ల్యాండింగ్ కోసం సిబ్బంది విశ్వప్రయత్నాలు చేశారు. విమానంలోని హైడ్రాలిక్ వ్యవస్థలో సాంకేతిక లోపం తలెత్తినట్లు అధికారులు గుర్తించారు. అందులోని ఇంధనాన్ని ఖాళీ చేశారు. మిగతా విమానాలను ఇతర ఎయిర్‌పోర్ట్‌ల వైపు మళ్లించారు. ముందస్తు జాగ్రత్తగా ఇప్పటికే తిరుచ్చి ఎయిర్‌పోర్ట్ వద్ద 20 అంబులెన్స్‌లు 20 ఫైరింజన్‌లు సహా మెడికల్ టీమ్స్‌ను సిద్ధంగా ఉంచారు. భారీగా పారామెడికల్ సిబ్బంది రంగంలోకి దిగారు. చివరకు విమానం సేఫ్‌గా ల్యాండ్ కావడంతో 140 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాలకు శ్రీకారం

మొదటి పేజీ తరువాయి

పరిధిలోని కొందుర్గులో సమీకృత గురుకుల పాఠశాల భవన భూమిపూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఇతర ప్రాంతాల్లో జరిగే కార్యక్రమాల్లో మంత్రులు, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. శంకుస్థాపన ఏర్పాట్లకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సచివాలయం నుంచి ఆయా జిల్లా కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రస్తుతం భూమి లభ్యత ఉన్న 28 నియోజకవర్గాల్లో శంకుస్థాపన నిర్వహించారు. రెండో దశలో ఇతర ప్రాంతాల్లో భూమిని గుర్తించే ప్రక్రియ కొనసాగుతోందని సీఎస్ చెప్పారు.

## గ్రూప్-3 అభ్యర్థులకు టీజీపీఎస్సీ కీలక ప్రకటన

మొదటి పేజీ తరువాయి

సర్వీస్ కమిషన్) బిగ్ అప్‌డేట్ ఇచ్చింది. నవంబర్ 17, 18 తేదీల్లో పరీక్షలు నిర్వహిస్తామని చెప్పిన బోర్డు తాజాగా షెడ్యూల్‌ను రిలీజ్ చేసింది. కాగా ఎగ్జామ్స్‌కు వారం రోజుల ముందు హాల్ టికెట్లను విడుదల చేస్తామని పేర్కొంది. మరోవైపు మోడల్ ఆన్సర్ బుక్‌లెట్లను అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచినట్లు తెలిపింది. మొత్తం 1388 గ్రూప్-3 పోస్టులను భర్తీ చేయనుంది. ఇందుకోసం రాష్ట్రంలో దాదాపు 5,36,477 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. తాజాగా ఈ పోస్టులకు సంబంధించి రాత పరీక్ష తేదీలను టీజీపీఎస్సీ ప్రకటించింది. గ్రూప్-3 ఉద్యోగ ప్రకటనలో భాగంగా మొదటగా 2022 డిసెంబర్ 30న 1363 పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేసింది. తర్వాత మరో 13 పోస్టులు చేర్చారు. బీసీ గురుకుల సొసైటీలో ఖాళీగా ఉన్న 12 పోస్టులను అదనంగా చేర్చడంతో మొత్తం పోస్టుల సంఖ్య 1375కి పెరిగింది. అనంతరం నీటిపారుదల శాఖ ఈఎన్సీ కార్యాలయంలో 13 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు గుర్తించింది. ఈ క్రమంలో మరోసారి 13 పోస్టులు కలపింది. దీంతో మొత్తం కొలువుల సంఖ్య 1388కి పెరిగాయి.